జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 18 నవంబర్ 2026
పేజీలు : 8

మున్నురుకాపు వనసమారాధనను విజయవంతం చేసిన

కుల బంధావులకు ధన్యవాదాలు



ఓకే కులం,ఓకే సంఘం మా నినాదం

సంఘం బలోపేతం కు కృషి చేస్తాం.

విలేకరుల సమావేశంలో మున్నురుకాపు సంఘం నేతల వెల్లడి.

8



ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడి

కష్టాన్ని తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

వేంసూరు మండలంలో లబ్దిదారులకు నూతన చేయూత పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి

10

పట్ట భద్రుల గళమవుతా .....

మీ స్వరం అయ్యి మండలిలో కొట్లాడుతా...

వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్

నిరుద్యోగ యువత ఆశయ సాధనకు కృషి

బహుజన బిడ్డను గెలిపిద్దాం - ఉద్యమ ఆకాంక్షలు నెరవేరుద్దాం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇన్చార్జ్ ఇస్మాయిల్



9



- చోద్యం చూస్తున్న ఆంధ్ర, తెలంగాణ అధికారులు
- ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట ఏది.?
- రూటు మార్చిన ఆంధ్ర అక్రమ ఇసుక రవాణా
- గతంలో ట్రాక్టర్లతో - ఇప్పుడు టాటా ఏసీ లతో
- ఎవరికి అనుమానం రాకుండా టాటా ఏసీలతో పట్టాలు కప్పుకొని
- అధికారుల కళ్ళు కప్పుతున్న ఆంధ్ర అక్రమ ఇసుక మాఫియా దారులు
- నిత్యం పదులకొద్దీ సంఖ్యల్లో టాటా ఏసీ లతో తోలుతున్న వైనం
- పట్టపగలే ఆంధ్ర నుంచి తెలంగాణకు ఇసుక తరలింపు
- ఇసుక బకాసురులకు అండ ఎవరు.?
- ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించాలి

బోనకల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ఇసుక దందాతో తెలంగాణకు కోట్ల ఆదాయానికి గండి పడుతుంది. ఆంధ్ర నుండి తెలంగాణకు ఈ అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కోన సాగుతుంది. ఆంధ్ర నుండి తెలంగాణకు ఎటువంటి పనులు చెల్లించకుండా అక్రమ ఇసుక రవాణా దారులు పదుల సంఖ్యలో టాటా ఏసీ లతో పట్టాలు కప్పుకొని ఎవరికి అనుమానం రాకుండా పట్టపగలు ఆంధ్ర ఇసుక మాఫియా దారులు ఈ దందాను కొనసాగిస్తున్నారు. గతంలో ట్రాక్టర్లతో తోలుతుంటే పోలీసులు నిఘా పెట్టి పట్టుకుంటున్నారని ఇప్పుడు రూటు మార్చారు. వత్సవాయి బోనకల్ కు మధ్యలో ఉన్న ఆంధ్ర తెలంగాణ సరిహద్దు బోర్డర్ దాటి వస్తే అధికారులు పట్టుకుంటారని వత్సవాయి మండలం డబ్బాకుపల్లి గ్రామం నుండి బోనకల్ మండలం చిరునోమల గ్రామానికి వచ్చే రోడ్డు గుండా - మిగతా6లో

విద్యార్థుల ఆందోళన కళాశాలలో

అదనపు కలెక్టర్ విచారణ

కల్లూరు నవంబర్ 17 : ప్రజా జ్యోతి

కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు చేపట్టిన రెండో రోజు ఆందోళన నేపథ్యంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ మంగళవారం కళాశాల ను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోళనకు సంబంధించిన వివరాలను విద్యార్థినీ, - మిగతా4లో



సింగరేణి మండలం నకు మరో సొసైటీ. దుగ్గినేని శ్రీనివాసరావు.



కారేపల్లి, నవంబర్ 17, ప్రజా జ్యోతి: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృషి తో సింగరేణి మండలం కోమాట్లగూడెం లో ప్రభుత్వం మరో నూతన వ్యవసాయ సహకార పరపతి సంఘం(ఎాఎాజూ) సొసైటీ ని ఏర్పాటు చేయనైనది అని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లి మండలం లో కోమాట్లగూడెం లో మంజూరు కావడం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు, ఎమ్మెల్యే సిఫారసుతో మండలంలో అదనంగా ఇంకో సొసైటీని మంజూరు చేసిన ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు ధన్యవాదములు తెలిపారు.

600 మంది అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసిన వడ్లపట్ల ఫణి కుమార్



సత్తుపల్లి నవంబర్17(ప్రజా జ్యోతి) సత్తుపల్లి పట్టణం శివారు జేవియర్ పార్క్ ఎదురుగా కొలువై ఉన్న శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు మంగళవారం సత్తుపల్లి మాధురి ఏసి ఫంక్షన్ హాల్ అధినేత వడ్లపట్ల ఫణికుమార్ దంపతులు 600 మంది అయ్యప్ప,భవాని మాలాదారులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫణి కుమార్ మాట్లాడుతూ దీక్షాదారుల పూజల ఫలితంగా సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని,అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకట సురేష్ ఆచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి అమరలింగేశ్వర రావు ఉపాధ్యక్షులు దురిసేటి శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శివకుమార్ చింతంపల్లి గ్రామ వాస్తవ్యులు అనిల్ గురు స్వామి, గాదంశెట్టి నాగరాజు, రాంబాబు గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి ఏరియా ఉద్యోగులకు స్పోర్ట్స్ మెటీరియల్ ఏర్పాటు చేయండి

జి.ఎం నీ కలిసిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్



సత్తుపల్లి నవంబర్17(ప్రజా జ్యోతి) సత్తుపల్లి ఏరియా ఉద్యోగులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మెటీరియల్ ఏర్పాటు చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి ని కలిసిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ వార్షికోత్పత్తి లక్ష్యం లో సత్తుపల్లి ఏరియా నుండి అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించుటకు కృషి చేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేయాలని,కోరుతూ పి.వి.ఎన్ కాలనీ ఇండోర్ స్టేడియంలో అవసరమైన క్రీడా సామాగ్రి ఏర్పాటు, ఏరియా పరిధిలో నిర్వహించే స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మెటీరియల్ క్రికెట్ కిట్లు , వాలీబాల్ కిట్లు , షటిల్ బ్యాట్లు నెట్ , బ్యాట్మెంటన్ కిట్లు , ఫుట్ బాల్ కిట్లతో పాటు ఇతర ఇండోర్ అవుట్ డోర్ క్రీడా సామాగ్రి ఏర్పాటు చేసి ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం పూర్తి చేయాలని కోరారు. కొత్తగూడెం ఏరియా పరిధిలో కొనుగోలు చేసిన స్పోర్ట్స్ మెటీరియల్ సత్తుపల్లి కి కేటాయించాలని, జనరల్ మేనేజర్ వెంకటాచారి ని కోరారు.జి.యం సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు పంపించి ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు అని తెలియజేశారు.

పీ.వీ.ఎన్.ఆర్ కాలనీ సమస్యలు పరిష్కరించిన జి.ఎం వెంకటాచారి

కృతజ్ఞతలు తెలిపిన ఐ.ఎన్.టి యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు





సత్తుపల్లి నవంబర్17(ప్రజా జ్యోతి) సింగరేణి పీవీ ఎన్ ఆర్ కాలనీలో వీధి దీపాల సమస్యను ఐ ఎన్ టి యు సి యూనియన్ తరఫున అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకట చారి కి ఐ ఎన్ టి యు సి సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఇదే సత్తుపల్లి ఏరియాలో ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేసిన అనుభవం, ఇక్కడి పరిస్థితులు, కార్మికుల సమస్యలు, కాలనీ వాసుల ఇబ్బందులపై పూర్తి అవగాహన ఉన్న వెంకట చారి తిరిగి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టడం కాలనీ వాసులకు ఎంతో సానుకూలమైన పరిణామమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహనతో మరిన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అదేవిధంగా కాలనీలో ఇంకా పరిష్కరించాల్సిన పలు సమస్యలపై కూడా జి ఎం ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలనీ కావలసిన పీవీయన్ ఆర్ కాలనీలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి అని,స్విమ్మింగ్ పూల్ నిర్మాణం అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలి అని,ఏం డి క్వార్టర్స్‌లోని ప్రతి బ్లాక్‌లో ఖాళీగా ఉన్న ప్రదేశాలను వినియోగించుకుని పార్కింగ్ షెడ్లు ఏర్పాటు చేయాలి. తద్వారా వాహనాల పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం, కాలనీలో వీధి దీపాలు, పారిశుధ్యం తదితర మౌలిక వసతులను నిరంతరం పర్యవేక్షణలో ఉండాలని, కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను గుర్తించి పరిష్కరించాలి అని సమస్యలు విన్నవించగా వెంటనేవీధి దీపాల సమస్యపై వెంటనే స్పందించినట్లుగానే, మిగిలిన సమస్యల పరిష్కారంలో కూడా జి ఏం చొరవ చూపాలని కోరుతూ, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం యాజమాన్యం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ సెక్రటరీ మురళి కృష్ణ, శ్రీధర్,ఇక్బాల్,ఐ. వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలికాలంలో చంటి బిడ్డల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తప్పనిసరి

అశ్రద్ధ వహిస్తే ప్రాణాలకే ప్రమాదం

శ్రీ కూరపాటి చిల్డ్రన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో,నవజాత శిశువులు, చంటి బిడ్డల ఆరోగ్య సంరక్షణ విషయంలో తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం నగరంలోని శ్రీ కూరపాటి చిల్డ్రన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో సూచించారు.?చలికాలంలో వాతావరణ మార్పుల వల్ల చిన్నపిల్లల్లో రోగనిరోధక శక్తి త్వరగా బలహీనపడుతుందని, ఈ సమయంలో చేసే చిన్నపాటి అశ్రద్ధ కూడా తీవ్రమైన శ్వాసకోశ సమస్యలకు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు.

చలికాలంలో చంటి బిడ్డల పట్ల తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలు:

శరీర ఉష్ణోగ్రత కాపాడటం: చంటి బిడ్డలు తమ శరీర ఉష్ణోగ్రతను నియంత్రించుకోలేరు. కాబట్టి వారికి ఎల్లప్పుడూ మృదువైన ఉన్ని దుస్తులు,చేతులకు గ్లౌజులు, కాళ్లకు సాక్సులు మరియు చెవులకు రక్షణగా మంకీ క్యాప్ వేయాలి. దుస్తుల ఎంపిక: బిడ్డ శరీరానికి నేరుగా ఉన్ని దుస్తులు తగలకుండా, ముందుగా మెత్తని కాటన్ దుస్తులు వేసి, ఆపై ఉన్ని దుస్తులు వేయడం ఉత్తమం. దీనివల్ల చర్మ అలర్జీలు రాకుండా ఉంటాయి. గది వాతావరణం: పిల్లలు నిద్రించే గదిలోకి చల్లని గాలి నేరుగా రాకుండా కిటికీలు, తలుపులకు మందపాటి కర్టెన్లు వేయాలి. గదిలో మరీ ఎక్కువ చలి ఉంటే రూమ్ హీటర్లు వాడవచ్చు, కానీ గదిలో తేమ తగ్గకుండా ఒక గిన్నెలో నీరు ఉంచాలి.

స్నానం చేయించే పద్ధతి: చలికాలంలో ప్రతిరోజూ తలస్నానం చేయించాల్సిన అవసరం లేదు. గోరువెచ్చని నీటితో వారానికి రెండు లేదా మూడుసార్లు స్నానం చేయించి, వెంటనే మెత్తని టవల్‌తో తుడిచి పొడి దుస్తులు వేయాలి. మిగిలిన రోజుల్లో గోరువెచ్చని నీటిలో ముంచిన మెత్తని వస్త్రంతో ఒళ్లు తుడవాలి.

తల్లిపాలు,పోషకాహారం: ఆరు నెలల లోపు పిల్లలకు కచ్చితంగా తల్లిపాలు మాత్రమే పట్టాలి. తల్లిపాలలో ఉండే యాంటీబాడీలు చలికాలపు ఇన్ఫెక్షన్ల నుండి బిడ్డను రక్షిస్తాయి. ఆరు నెలలు దాటిన పిల్లలకు గోరువెచ్చని సూప్‌లు, మెత్తని పోషకాహారం అందించాలి.

నూనె మసాజ్: స్నానానికి ముందు గోరువెచ్చని కొబ్బరి నూనె లేదా ఆలివ్ ఆయిల్‌తో బిడ్డకు మృదువుగా మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడి, శరీరంలో వెచ్చదనం కలుగుతుంది.ఎండ తగిలేలా చూడటం: ఉదయం పూట లేత ఎండలో (ఉదయం 8 నుండి 10 గంటల మధ్య) కనీసం 15 నుండి 20 నిమిషాల పాటు బిడ్డను ఉంచడం వల్ల సహజమైన విటమిన్-డి అందుతుంది.

బయటకు తీసుకెళ్లకపోవడం: అత్యవసరమైతే తప్ప చలి తీవ్రంగా ఉండే ఉదయం, రాత్రి వేళల్లో చంటి బిడ్డలను బయటకు తీసుకెళ్లకూడదు.రద్దీ ప్రదేశాలకు దూరంగా ఉంచాలి.

పరిశుభ్రత: బిడ్డను ఎత్తుకునే ముందు పెద్దలు తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. ఇంట్లో ఎవరికైనా జలుబు, దగ్గు ఉంటే బిడ్డకు దూరంగా ఉండాలి.

వాక్సినేషన్: చలికాలంలో వచ్చే ఫ్లూ, న్యుమోనియా వంటి వ్యాధుల నివారణకు వైద్యుల సూచన మేరకు సమయానికి టీకాలు వేయించాలి.

అశ్రద్ధ చేస్తే కలిగే ప్రమాదాలు:

చలికాలంలో పిల్లలకు సరైన రక్షణ కల్పించకపోతే హైపోథెర్మియా (శరీర ఉష్ణోగ్రత ప్రమాదకర స్థాయికి పడిపోవడం), తీవ్రమైన జలుబు, దగ్గు, ఆయాసం, బ్రాంకియోలైటిస్ మరియు న్యుమోనియా వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం ఉందని డాక్టర్ ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు.?వైద్యులను ఎప్పుడు సంప్రదించాలి.బిడ్డ పాలు తాగడానికి ఇబ్బంది పడుతున్నా, వేగంగా శ్వాస తీసుకుంటున్నా, పక్కటెముకలు ఎగరేస్తున్నా, విపరీతమైన జ్వరం ఉన్నా లేదా బిడ్డ మగతగా ఉండి స్పందించకపోయినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే పిల్లల వైద్య నిపుణులను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సొంత వైద్యం చేయడం వల్ల సమస్య మరింత జటిలమవుతుందని హెచ్చరించారు.

ఆర్టీసీ నెలవారి సీజన్ టికెట్లపై ప్రత్యేక రాయితీలు

పలు బస్సుల్లో రాయితీలు, అదనపు వ్యాలిడిటీ

ఆర్టీసీ డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ



సత్తుపల్లి నవంబర్17(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సత్తుపల్లి డిపో పరిధిలో నెలవారి సీజన్ టికెట్ (ఎం ఎస్ టి) ప్రయాణికులకు పలు ప్రత్యేక రాయితీలు, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిత్యం ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు ఈ అవకాశాలను సద్వినియం చేసుకోవాలని ఆయన సూచించారు. దూర పరిమితి లేకుండా(ఎంత దూరానికి అయినా) ఎం ఎస్ టి టికెట్లు జారీ చేయనున్నట్లు ఆయన వివరించారు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు ఈసౌకర్యంను వినియోగించుకోవచ్చును అని ఆయన అన్నారు. పల్లె వెలుగు , ఎక్స్ప్రెస్ లకు సీజన్ టికెట్ తీసుకున్న వారు కాంబినేషన్ టికెట్ పై డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చును అన్నారు. ఏదైనా మంత్లీ సీజన్ టికెట్ ఉన్నవారు సూపర్ లగ్జరీ ఆపై బస్సులలో 10% రాయితీతో పాటు.. రెండు నెలల పాస్ పై అదనంగా ఐదు రోజులు,మూడు నెలల పాస్ పై అదనంగా పది రోజులు వ్యాలిడిటీ కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. మహిళ ప్రయాణికులు 15 రోజుల చార్జీతో 30 రోజులు ప్రయాణించే విధంగా ఎం ఎస్ టి టికెట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఏదైనా నెలవారి సీజన్ టికెట్ కలిగి ఉన్న ప్రయాణికులు సిటీలో ఆదివారం ఉచిత ప్రయాణం చేయవచ్చును అని అన్నారు. కావున ప్రయాణికులు ఆర్టీసీ సంస్థ ప్రవేశపెట్టిన ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన ఈ సందర్భంగా ప్రయాణికులను కోరారు. ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు.

మండలంలో పాఠశాలలను పరిశీలించిన జిల్లా అధికారులు.



కారేపల్లి, నవంబర్ 17, ప్రజా జ్యోతి: సింగరేణి మండలంలో మంగళవారం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి,జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ సెల్ సభ్యులు శ్యామ్లాల్ ప్రవీణ్ లు సింగరేణి ఎంఈఓ డి.జయరాజు తో సింగరేణి మండలంలో పర్యటించారు. వారు మండలంలోని పలు పాఠశాలను సందర్శించారు. పాఠశాల సందర్శనలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విశ్వనాథపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోమట్ల గూడెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరుపల్లి, లను సందర్శించారు.అదేవిధంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పేరుపల్లి, బస్వాపురం, సీతారాంపురం, ఉసిరికాయలపల్లి, విశ్వనాథపల్లి, కోమట్ల గూడెం పాఠశాలలు పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియల తీరు తెన్నులను, బోధన జరిగే విధానాన్ని, వర్క్ బుక్స్ కరెక్షన్, నోటుబుక్స్ కరెక్షన్, ఫౌండేషనల్ లిటరసీ మరియు న్యూమరసిలో రెమిడీయేషన్, గ్రంథాలయం పీరియడ్ మరియు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వాడడం ద్వారా బోధన తదితర అన్ని అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతిని చర్చిస్తూ తీసుకోవలసిన జాగ్రత్తలు పాఠశాల విద్యాభివృద్ధికి చేయాల్సిన పనులను అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్ లో నమోదు చేస్తూ సమీక్షించారు.

కస్తూర్బా పాఠశాలలో ఉద్యోగ ప్రకటన

కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి ఇస్లావత్ సక్కుబాయి



బోనకల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు అసిస్టెంట్ కుక్ -2, నైట్ వాచ్మెన్ -1 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించినట్లు కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి ఇస్లావత్ సక్కుబాయి తెలిపారు. ఈ దరఖాస్తులు ఈనెల 17 నుండి 20వ తారీకు సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు తీసుకొనబడునని తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వరకు ఉండాలని అన్నారు. దరఖాస్తుదారులు 7వ తరగతి నుండి ఆపై విద్యా అర్హతలు ఉండాలని అన్నారు. విద్యార్హత సర్టిఫికెట్లతో పాటు నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, వితంతురాలైతే మరణ ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలన్నారు. దరఖాస్తుదారులు స్థానికత కలిగిన మహిళలు ఉండాలన్నారు.

సీతారామ ప్రాజెక్టు కాలువ భూసేకరణపై రైతుల ఆవేదన

భూములు కోల్పోతే ఎలా బతకాలి.. అంటూ కన్నీటిపర్యంతమైన రైతులు



రఘునాథపాలెం ప్రజా జ్యోతి మండలం వేపకుంట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీతారామ ప్రాజెక్టు కాలువ భూసేకరణపై గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పొట్లపల్లి రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పంట పొలాల మధ్య నుంచి కాలువ నిర్మాణం చేపడితే ఎకరం, రెండెకరాల భూమిపై ఆధారపడి జీవించే రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తమ భూములు కోల్పోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని కన్నీటిపర్యంతమయ్యారు. కాలువ నిర్మాణం కోసం తమ భూములను తీసుకోవద్దని అధికారులను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు మాట్లాడుతూ భూముల ప్రస్తుత మార్కెట్ విలువ కంటే మూడు రెట్లు పరిహారం అందిస్తామని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ హనుమంతరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా గ్రామానికి సాగునీరు అందాలని, చెరువులు సమృద్ధిగా నిండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ అశ్విని గురవయ్య, గ్రామ పెద్దలు రాజా, నరసింహారావు, వీరభద్రం, రవి, వెంకటేశ్వర్లు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆందోళన కళాశాలలో అదనపు కలెక్టర్ విచారణ

-మొదటిపేజీ తరువాయి

విద్యార్థులను ఒక్కొక్కరిని ప్రత్యేకంగా అడిగి వివరాలు తెలుసుకున్నారు. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు గత కొద్దిరోజులుగా కళాశాలలో ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ ఫిర్యాదు పై స్పందించిన అదనపు కలెక్టర్ కళాశాలలో విచారణ నిర్వహించి రెండు రోజుల్లో తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారి రవికుమార్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులు ప్రిన్సిపాల్ మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు గుర్తించామని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. మరోవైపు ప్రిన్సిపాల్ వేముల శేఖర్ మాట్లాడుతూ కొందరు అధ్యాపకులు కావాలని విద్యార్థులను రెచ్చగొట్టి ఆందోళనకు ప్రోత్సహించారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కు వినతి పత్రం అందజేసి ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్, నాయకులు నాగుల్ మీరా, వేము సందేశ్, మండల నాయకులు హర్ష, మౌనిక, శరణ్య, గ్రీష్మ, ఐసా జిల్లా నాయకులు సాయి, పి డి ఎస్ యు నాయకుడు లక్ష్మణ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలో న్యూమోనియా వ్యాధి నివారణ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి పిల్లల్లో న్యుమోనియా వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు సకాలంలో చికిత్స అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఎస్ ఎ ఎ ఎన్ ఎస్ క్యాంపెయిన్ కార్యక్రమం 12 నవంబర్ 2026 నుండి 28 ఫిబ్రవరి 2027 వరకు కొనసాగుతుంది అని జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఎస్ ఎ ఎ ఎన్ ఎస్ క్యాంపెయిన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని వైద్యాధి కారులకు, వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.క్యాంపెయిన్ ముఖ్య లక్ష్యాలు చిన్నపిల్లల్లో న్యుమోనియా నివారణ, వ్యాధి లక్షణాలు మరియు చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యుమోనియా లక్షణాలను ముందుగానే గుర్తించి, సమీప ఆరోగ్య కేంద్రంలో సకాలంలో వైద్య చికిత్స పొందేలా తల్లిదండ్రులకు సూచించాలని న్యుమోకాకల్ కాంజుగేట్ వ్యాక్సిన్ (పీసీవీ) ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని,టీకాల వినియోగాన్ని పెంపొందించాలని ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు మరియు సమాజంలోని ఇతర భాగస్వాముల సమన్వయంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు వైద్య సిబ్బందికి శిక్షణ వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు న్యుమోనియా గుర్తింపు, చికిత్స, రిఫరల్ విధానాలపై అవగాహన కల్పించాలని చికిత్స నిమిత్తం అమాక్సిసిలిన్ మాత్రలు,సిరప్, ఇంజెక్షన్ జెంటామైసిన్, ఇంజెక్షన్ యాంపిసిలిన్ వంటి అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని వైద్య పరికరాల లభ్యత పల్స్ ఆక్సీమీటర్లు, ఆక్సిజన్ సిలిండర్లు/కాన్సంట్రేటర్లు, నెబ్యులైజర్లు, వెయింగ్ స్కేల్స్ మరియు హ్యాండ్ శానిటైజర్లు అందుబా టులో ఉండేలా చూడాలని ఆదేశించారు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఐఇసీ,బీసీసీ ఇంటింటి ప్రచారం, గ్రామస్థాయి అవగాహన కార్యక్ మాల ద్వారా న్యుమోనియా నివారణ,ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించాలని రోజువారీ నివేదికలు సాన్స్ ఎస్ క్యాంపెయిన్‌లో భాగంగా నిర్వహిం చిన కార్యక్రమాల పురోగతిని ప్రతి రోజు గూగుల్ స్ప్రెడ్‌షీట్‌లో నమోదు చేయాలని పీ హెచ్ సి వైద్యాధికారుకు సూచించారు.పిల్లల్లో న్యుమోనియాను నివారించేందుకు తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు సూచించారు.

టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీలో మధిరకు సముచిత ప్రాధాన్యత

జిల్లా కార్యదర్శిగా షేక్ నాగూర్ వలి జిల్లా ఆడిట్ కమిటీ సభ్యునిగా మహమ్మద్ రఫీ ల ఎన్నిక



మధిర ప్రజా జ్యోతి ముదిగొండ కేంద్రంగా ఈ నెలలో రెండు రోజులపాటు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభలలో మధిర మండలానికి సముచిత ప్రాధాన్యత లభించింది. ఖమ్మం జిల్లా కార్యదర్శిగా మూడోసారి షేక్ నాగూర్ వలి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యునిగా మహ్మద్ రఫీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ మహాసభలు సంఘ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చావా రవి, ఆదిమూలం వెంకట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమతి చావ దుర్గా భవాని ల పర్యవేక్షణలో విజయవంతంగా జరిగాయి. ఈ మహాసభలు ఉపాధ్యాయుల భారీ ర్యాలీ ఉపాధ్యాయ ఉద్యమ వీరులకు అరుణాంజలి ఘటించటంతో ప్రారంభమయ్యి.. ఉద్యమ పతాకాల ఆవిష్కరణ, సంఘ రాష్ట్ర నాయకుల సందేశాలు, వక్తలతో సెమినార్లు, సంఘ కార్యకలాపాలపై, జిల్లా శాఖ పనితీరుపై నివేదిక, చర్చ ఆమోదం, నూతన కమిటీ నిర్మాణం ప్రధాన ఎజెండాగా జరిగాయి. ఈ సందర్భంగా షేక్ నాగూర్ వలి, మహ్మద్ రఫి లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా శాఖ ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నెరవేరుస్తామని ఎల్లవేళలా ఉపాధ్యాయులకుఅందుబాటులో ఉండి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విద్యారంగ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. రాబోయే కాలంలో పిఆర్సి సాధన , సిపిఎస్ రద్దు, పెండింగ్ డిఎ లు- బిల్లులు విడుదల, జిఓ25సవరణ,పదోన్నతులు బదిలీలు,ఎం జె పి విద్యాలయాల టైమింగ్స్ మార్పు తదితర డిమాండ్ ల సాధనలో రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపు లన్నింటినీ విజయవంతం చేస్తామని తెలిపారు.జిల్లా కార్యదర్శిగా షేక్ నాగూర్ వలి, ఆడిట్ కమిటీ సభ్యునిగా మహమ్మద్ రఫీ ల ఎన్నిక పట్ల మధిర ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు, మండల అధ్యక్ష కార్యదర్శులు బి నాగరాజు, ఈ వీరయ్య, ఉపాధ్యక్షులు కాజా సునీత, పి బాజిఖాన్, కోశాధికారి, బి చెన్నయ్య, జిబిఎంఎస్ రాణి, డి కవిత, చెడే రాణి, ఊట్ల కొండలరావు, షేక్ లాల్ అహ్మద్, జి.విజయలక్ష్మి, లంకానాగేశ్వరరావు, డి.మహేంద్ర కుమార్, బొబ్బిళ్ళ పాటి రమేష్ బాబు, గోపీచంద్ పలువురు నాయకులు, ఉపాధ్యాయులు శు భాకాంక్షలు తెలియజేశారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వినియోగించు కోవాలి

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వలక్ష్యం

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ఖమ్మం జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు జరుగుతు న్నాయని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, కుటుంబంలోని సంపాదించే సభ్యునికి జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు.నవంబర్ 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఈ పథకాన్ని జిల్లాలో ప్రతి కుటుంబానికి వర్తింపజేసే లక్ష్యంతో అధికారులు పకడ్బందీ ప్రణాళికతో అధికారులు పనిచేస్తున్నారు అన్నారు.నెల రోజుల పాటు ప్రత్యేక క్యాంపుల నిర్వహణ నవంబర్ 19న పథకాన్ని ప్రారంభించిన అనంతరం నెల రోజుల పాటు జిల్లాలోని ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు.ప్రతి జనావాసం పరిధిలో క్యాంపు వారం రోజుల పాటు కొనసాగుతున్న ది.నెల రోజుల వ్యవధిలో ప్రతి బృందం కనీసం నాలుగు క్యాంపులు నిర్వహించేలా చర్యలు ప్రభుత్వం తీసుకున్నది అని తెలిపారు. జిల్లాలోని ప్రతి జనావాసానికి క్యాంపు అందేలా అవసరమైన సంఖ్యలో బృందాలను ఏర్పాటు చేయ డం జరిగింది అని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జనావాసాల వారీగా క్యాంపుల షెడ్యూల్ రూపొందించార ని, క్యాంపుల ఏర్పాటుపై ముందస్తుగా టాంటాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామం, పట్టణ వార్డులో క్యాంపు నిర్వహించే తేదీలు, ప్రదేశాల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని తెలిపారు.క్యాంపుల్లో అవసరమైన సౌకర్యాలు,కౌంటర్లు ప్రతి క్యాంపులో తప్పనిసరిగా హెల్ప్ డెస్క్ఉంటుంది అన్నారు.క్యాంపులకు వచ్చే సుమారు 200 మంది ప్రజలు వేచి ఉండేందుకు సరిపడా సౌకర్యాలు కల్పించాలని, దరఖాస్తుల స్వీకరణకు ప్రతి క్యాంపులో ఐదు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, ఆధార్ ధృవీకరణ, నామినీ వివరాల నమోదు ప్రక్రియలను సులభతరం చేయాలని సూచించారు. వృద్ధులు,దివ్యాంగులు, బలహీన వర్గాలకు చెందిన వారికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక సహాయం అందించాలని పేర్కొన్నారు. ప్రతి క్యాంపులో త్రాగునీరు, కుర్చీలు, విద్యుత్,ఇంటర్నెట్, ప్రింటర్, పవర్ బ్యాకప్ వంటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. వినియోగించుకోవాలని సూచించారు.పథకం అర్హతలు, బీమా వివరాలు ఈ పథకం క్రింద ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించ నున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ తెలిపారు.కుటుంబంలోని సంపాదించే సభ్యుని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని వివరించారు. ఆహార భద్రత కార్డు లేని కుటుంబాలు కూడా ఈ పథకంలో కొత్తగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.అటువంటి కుటుంబాలు ఖాళీ దరఖాస్తు ఫారం తీసుకుని వివరాలు నింపి, బీమాదారుని ఆధార్ కార్డు ప్రతిని జతచేసి సమర్పించాలని పేర్కొన్నారు.ఎఫ్ ఎస్ సి లేదు' అనే ఆప్షన్‌ను ఎంపిక చేసి, ఆధార్ ఓటీపీ ద్వారా ధృవీకరణ అనంతరం కుటుంబ సభ్యులు,బీమాదారుడు, నామినీ వివరాలు నమోదు చేసి రసీదు పొందవచ్చని వివరించారు.అవసరమైన పత్రాలు, నామినీ వివరాలు నమోదు సమయంలో బీమాదారుని ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. కుటుంబ సభ్యులందరి ఆధార్ నంబర్లు, ఆహార భద్రత కార్డు లేదా రేషన్ కార్డు (ఉంటే), మొబైల్ నంబర్, నామినీకి సంబంధించిన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.బీమాదారుడు నామినీ వివరాలను నమోదు చేసే సమయంలో జాగ్రత్త వహించాలని తెలిపారు.

నూతన సొసైటీగా బిల్లుపాడు

మంత్రి కి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన

తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

గొడుగునూరు లక్ష్మారెడ్డి

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరారెడ్డి

కీ శే జక్కంపూడి క్రిష్ణమూర్తి రాజకీయ వారసులు కిషోర్



తల్లాడ నవంబర్ 17 (ప్రజా జ్యోతి):- తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామపంచాయతీని సొసైటీగా నియమించి ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ కి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడుగునూరు లక్ష్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, నాయకులు జక్కంపూడి కిషోర్ కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు మరింత ఉపయోగపడేలా తల్లాడ మండలానికి చేరువలో ఉన్న బిల్లుపాడు గ్రామపం చాయతీని సొసైటీగా నియమించినందుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు మరింత చేరువయ్యే విధంగా బిల్లుపాడు సొసైటీ ఉపయోగపడుతుందని, తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ తల్లాడ మండల అధ్యక్షులు కోడూరు రాము సర్పంచులు దీవెల వెంకటేశ్వరరావు, రామారావు, ఉప సర్పంచులు, రామకృష్ణ చారి, వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాదు, కంచ పోగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్ అనంతరం అస్వస్థకు గురైన ఇద్దరు కవలలు

బోనకల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి): వ్యాక్సిన్ వేసిన అనంతరం ఇద్దరు చిన్నారులు అస్వస్థతకు గురైన సంఘటన మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో చోటుచేసుకుంది. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ బాబు కు ఇద్దరు కవల పిల్లలు జన్మించారు. ఈనెల 7వ తారీఖున ఆ ఇద్దరు పిల్లలకు ఆళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆ గ్రామ ఏఎన్ఎం శ్యామల వచ్చి ఇద్దరు చిన్నారులకు వ్యాక్సిన్ వేసిందని అన్నారు. ఆ వ్యాక్సిన్ వేసిన మరుసటి రోజు మా ఇద్దరు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. ఆ వ్యాక్సిన్ వేసిన దగ్గర నుంచి మా ఇద్దరు చిన్నారులు అస్వస్థతకు గురి కావడంతో ఖమ్మం అంకుర హాస్పిటల్ కు తీసుకువెళ్లినట్లు తెలిపారు. గత పది రోజుల నుంచి ఇద్దరు చిన్నారులు ఖమ్మం అంకుర హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారన్నారు. పరిస్థితి విషమించడంతో ఇద్దరు పిల్లలను వెంటిలేటర్ పై ఉంచారని తెలిపారు. టీకా వేసిన దగ్గర నుంచి మా ఇద్దరు పిల్లల పరిస్థితి బాగాలేదని తండ్రి షేక్ మస్తాన్ బాబు తెలిపారు. ఇప్పటికీ వైద్య ఖర్చులు సుమారు 9 లక్షల వరకు అయిందని అన్నారు. పరిస్థితి విషమించడంతో మా ఇద్దరు పిల్లలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు తండ్రి మస్తాన్ బాబు తెలిపారు.





ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి వివరణ...

ఈ విషయంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతిని వివరణ కోరగా.. రియాక్షన్ వ్యాక్సిన్ వల్ల వచ్చింది కాదని, వారికి వేసినట్టు గ్రామంలో అందరూ చిన్నారులకు వేశామని అన్నారు. మేము ఖమ్మం అంకుర హాస్పిటల్ డాక్టర్ కి ఫోన్ చేసి అడగగా ఇద్దరు పిల్లలకి బ్లడ్ ఇన్ఫెక్షన్ వచ్చిందని అంకుర హాస్పిటల్ డాక్టర్ చెప్పారన్నారు. పిల్లలకు వ్యాక్సిన్ వేసిన రోజు సాధారణంగా జ్వరం వస్తుందన్నారు. జ్వరం వచ్చిన తర్వాత వారిద్దరికీ విరోచనాలు అయ్యాయని అన్నారు. విరోచనాలు కావడంతో మేము ఇచ్చిన సిరప్ ఇద్దరు పిల్లలకు వేయమని చెప్పామన్నారు. ఎక్కువసార్లు విరేచనాలు కావడంతో ఆశా వర్కర్కు ఫోన్ చేసి ఏఎన్ఎం తో మాట్లాడి ఖమ్మం ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకెళ్లారని అన్నారు. అప్పుడు రక్త పరీక్షలు చేయగా ఒక బాబుకి బ్లడ్ ఇన్ఫెక్షన్ అయ్యిందని అన్నారు. రెండు రోజుల తర్వాత రెండో పాపకి ఎలా ఉన్నదని సాధారణ పరీక్షల కోసం తీసుకెళ్లగా రెండో పాప కు కూడా బ్లడ్ ఇన్ఫెక్షన్ వచ్చిందని తేలిందన్నారు. కానీ రెండో పాపకు ఎటువంటి సింటమ్స్ కనబడలేదని అన్నారు. వ్యాక్సిన్ వల్ల ఇద్దరు పిల్లలకి ఎటువంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. పిల్లలకు వేసిన వ్యాక్సిను వారం వారం వేసే వ్యాక్సిన్లో భాగంగా 6వ వారం వ్యాక్సిన్ వేశామని దీనిలో పోలియో వ్యాక్సిన్ కూడా ఉంటుందని అన్నారు.

మాదకద్రవ్యాల మహమ్మారిపై సమాజం సమష్టిగా పోరాడాలి

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నవశకం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మత్తు పదార్థాలు దుష్ప్రభావం పై విద్యార్థు లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ నండ్రు అశ్విని మాట్లాడుతూ నేటి సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు పెను ప్రమాదంగా మారుతోందని, డ్రగ్స్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటి వినియోగం కారణంగా వ్యక్తిగత జీవితం, కుటుంబ వ్యవస్థ, సమాజంపై పడే ప్రభావాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని, అలాంటి యువత చెడు వ్యసనాలకు బానిసై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాల్లో ఆర్థిక, సామాజిక సమస్యలు తలెత్తుతాయని ఆయన వివరించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామస్థాయిలో



ప్రజలు, యువత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని మేకల రమేష్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకట నరసయ్య సొసైటీ ఉపాధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ కడియం శ్రీనివాసరావు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

మిస్ట్ విద్యార్థుల భవితకు కొలువుల బాట

మదర్ థెరిస్సా ఫార్మసీ కళాశాలలో దివిస్ ల్యాబొరేటరీస్ క్యాంపస్ డ్రైవ్

మూడు బ్యాచ్‌ల అభ్యర్థులకు అవకాశం



సత్తుపల్లి నవంబర్17(ప్రజా జ్యోతి) విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మదర్ థెరిస్సా ఫార్మసీ కళాశాలలో ప్రముఖ ఔషధ తయారీ సంస్థ దివిస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో సోమవారం క్యాంపస్ నియామక కార్యక్రమం నిర్వహించారు. ఈ నియామక ప్రక్రియకు బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బి.టెక్, ఎం.టెక్ తదితర కోర్సులు పూర్తి చేసిన 2024, 2025, 2026 బ్యాచ్‌ల విద్యార్థులకు అవకాశం కల్పించారు. అర్హత, నైపుణ్యాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసేందుకు దివిస్ ల్యాబొరేటరీస్ మానవ వనరుల విభాగం ప్రతినిధులు నియామక ప్రక్రియ చేపట్టారు. కార్యక్రమ నిర్వహణలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలువాది సాంబశివరావు, కార్యదర్శి, కరస్పాండెంట్, డైరెక్టర్లు, అధ్యాపక బృందం సమన్వయంతో వ్యవహరించారు. కళాశాల ఉద్యోగ నియామకాల విభాగం ఆధ్వర్యంలో అభ్యర్థులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థులను విద్యాపరంగా తీర్చిదిద్దడంతోపాటు ఉద్యోగ రంగంలో స్థిరపడేందుకు అవసరమైన అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపింది. ప్రముఖ ఔషధ, పారిశ్రామిక సంస్థలతో సమన్వయం చేసుకుంటూ నియామక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తున్నట్లు పేర్కొంది. రానున్న రోజుల్లోనూ మరిన్ని ప్రముఖ సంస్థలను కళాశాలకు ఆహ్వానించి ఉద్యోగ నియామక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది.

ఆంధ్ర టు తెలంగాణ..

ఆగని "ఇసుక " దందా

-మొదటిపేజీ తరువాయి

ఇసుక రవాణాను కొనసాగిస్తున్నారు. అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం మరిచారు అంటూ స్థానికులు అంటున్నారు. అధికారుల కళ్ళు కప్పుతు ఆంధ్ర ఇసుక అఫియా దారులు ఈ దందాను కొనసాగిస్తున్నారు. నిత్యం పదుల కొద్ది సంఖ్యల్లో ఎవరికి అనుమానం రాకుండా టాటా ఏసీలలో ఇసుక దందాను కొనసాగిస్తూ వినియోగదారుల దగ్గర నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ ఈ మాఫియాను కొనసాగి స్తున్నారు. పట్టపగలే ఆంధ్ర నుంచి తెలంగాణకు ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక దందాను కొనసాగిస్తుంటే ఎవరు పట్టించుకోకపోవడంపై వారి దందా అడ్డు అదుపు లేకుండా పోయిందని స్థానికులు అంటున్నారు. నిత్యం పగలు రాత్రి తేడా లేకుండా ఆంధ్ర ఇసుక మాఫియాదారులు టాటా ఏసీ లతో పట్టాలు కప్పుకొని ఇసుక దందాను కొనసాగిస్తూ రాజ్యమేలుతున్నారు. మమ్ములను ఎవరు ఆపరు అన్న విధంగా వారి దందా కొనసాగుతుంది. అసలు ఈ ఆంధ్ర అక్రమ ఇసుక మాఫియా దారులకు ఎవరి అండదండలు ఉన్నాయో అంటూ స్థానిక ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. ఎన్ని చెక్ పోస్ట్ లు పెట్టిన మా ఇసుక దందాను ఎవరు ఆపలేరు అన్నట్లుగా ఇసుక మాఫియా దారుల మాటలు అక్కడక్కడ ప్రజల వద్ద వినిపిస్తున్నట్లు తెలుస్తుంది.? ఇక్కడ ఆంధ్రాలో అక్కడ తెలంగాణలో మాకు ఎవరు అడ్డు అన్న విధంగా ఆంధ్ర ఇసుక మాఫియాదారుల దందా కొనసాగు తుంది. ఆంధ్ర ఇసుక బకాసురులకు ఎవరు అండ ఉన్నదో అంటూ స్థానిక ప్రజల నుండి జోరుగా విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు జరిపి ఆంధ్ర అక్రమ ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేస్తారా.? లేదా మాకెందుకులే అని వదిలేస్తారా.? అనేది స్థానిక ప్రజల్లో నడుస్తున్న చర్చ.

ఎయిడ్స్ సోకిన వారిపట్ల వివక్షత చూపకూడదు

వైఆర్‌జికేర్ సంస్థ సూపర్వైజర్ కే నరేష్

చిరునోములలో హెచ్ఐవిపై అవగాహన సదస్సు



బోనకల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చిరునోమల గ్రామంలో వై ఆర్ జీ కేర్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం హెచ్ఐవి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వై ఆర్ జి కేర్ సంస్థ సూపర్వైజర్ కే నరేష్ మాట్లాడుతూ... ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని ఈ వ్యాధి సోకిన వారి పట్ల చిన్నచూపు చూడకుండా వారికి కూడా సమాజంలో గౌరవం ఇవ్వాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని, ఈ రక్త పరీక్షలు అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో ఉచితంగా చేస్తారని, వచ్చిన రక్త పరీక్షల ఫలితాన్ని గోప్యంగా ఉంచుతారని తెలిపారు. రక్త పరీక్షల అనంతరం వ్యాధి నిర్ధారణ జరిగితే మందులు అన్ని ఏ ఆర్ టి సెంటర్లలో ఉచితంగా ఇస్తా రని అన్నారు. ఏ ఆర్ టి మందులు వాడే వారికి ప్రభుత్వం ఉచి తంగా పెన్షన్ అందిస్తుందని అన్నారు. ఈ అవగాహన సదస్సు లో లింక్ వర్కర్ కే ప్రభాకర్ రావు, ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్త జమలమ్మ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యరంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుంటా

ఖమ్మంజిల్లా కార్యదర్శి అనుమోలుకోటేశ్వరరావు





ఎర్రుపాలెం : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభలు ఈనెల 15, 16 తేదీల్లో ముదిగొండలో జరిగినవి ఈ మహాసభలో టీఎస్ యుటిఎఫ్ ఖమ్మంజిల్లా కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన అనుమోలు కోటేశ్వరరావుకు జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైన కంచర్ల శ్రీనివాసరావు, నండ్రు వెంకటేశ్వరరావు, రావిరాల భరత్ కుమార్, ఎఫ్ డబ్ల్యూ ఎస్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన నీలం సైదారావుకు టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ అభినందనలు తెలియజేసింది. గత 25సంవత్సరాలుగా ఎర్రుపాలెం మండల టీఎస్ యుటిఎఫ్ సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి, ఉపాధ్యాయులను ఐక్యపరిచి సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న అనుమోలు కోటేశ్వరరావు సేవలు అభినందనీయమని మండల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గతంలో ఆయన జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, ఖాళీల భర్తీ, పెండింగ్ డీఏలు, పీఆర్సీ, సీపీఎస్ రద్దు వంటి ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం సంఘం చేస్తున్న పోరాటాల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కేజీబీవీలు, గురుకుల పాఠశాలలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడేందుకు టీఎస్ యుటిఎఫ్ చేపట్టే ఉద్యమాలు, కార్యక్రమాల్లో ముందుండి పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో మరోసారి కీలక బాధ్యతలు చేపట్టిన అనుమోలు కోటేశ్వరరావు నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో టీఎస్ యుటిఎఫ్ మరింత బలోపేతం కావాలని, ఉపాధ్యాయ, ఉద్యోగుల హక్కుల సాధనలో మరిన్ని విజయాలు సాధించాలని ఎర్రుపాలెం మండల కమిటీ ఆకాంక్షించింది. జిల్లా కమిటీకి ఎన్నికైన సభ్యులు కూడా మండలంలో విద్య రంగానికి కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం సంఘం బలోపేతానికి కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం కమిటీ సభ్యులు టి రత్నమ్మ యన్ సాంబశివరెడ్డి, యం పుల్లారావు, షేక్ ఖాజా యం సుధాకర్, సిహెచ్. శివపార్వతి, టి వెంకట కృష్ణ, కె సందీప్ జి రామకృష్ణ, కె జీవన్ బాబు, కె సత్యనారాయణ, యం సతీష్, షేక్ యాకుబ్, డి రమేష్, యన్ రాంప్రసాద్, ఎస్ వెంకమ్మ, యం రాజేశ్వరి, టి ధనలక్ష్మి, కె కృష్ణవేణి, పి.రాంబాబు,నవీన్ కోరారు

నవీన్ అన్నకు అభిమానుల ఘన సత్కారం.. కేక్ కట్‌తో హంగామా..

సాయి ప్రభాత్‌నగర్-2లో పండుగ సందడి!

రచ్చబండ వేదికగా ఘనంగా బర్త్‌డే వేడుకలు..

కేక్ కట్ చేయించి శాలువాతో సత్కారం..

బాణసంచా కాల్చి అభిమానాన్ని చాటుకున్న కాలనీవాసులు



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ జన్మదిన వేడుకలు సాయి ప్రభాత్‌నగర్-2లో అంబరాన్నంటాయి. తమ అభిమాన నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని కాలనీవాసులు రచ్చబండ వద్ద ప్రత్యేకంగా వేడుకలు ఏర్పాటు చేసి ఘనంగా జన్మదిన సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్‌ను ఆహ్వానించి ఆయన చేత కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూలమాలలు, శుభాకాంక్షలతో ముంచెత్తుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నవీన్ రాకతో రచ్చబండ పరిసరాలు సందడిగా మారాయి. అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేక్ కట్ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటూ తమ అభిమానాన్ని ఘనంగా చాటుకున్నారు. నవీన్ నాయకత్వం, ప్రజలతో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కాలనీవాసులు ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు. రచ్చబండ వద్ద కేక్ కట్ నుంచి బాణసంచా సందడి వరకు ప్రతి ఘట్టం ఉత్సాహభరితంగా సాగింది. నవీన్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు స్థానికులు పోటీపడటంతో సాయి ప్రభాత్‌నగర్-2లో పండుగ వాతావరణం నెలకొంది. అభిమానుల మధ్య నవీన్ జన్మదిన వేడుకలు ఘనంగా ముగిశాయి.

తెలంగాణ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో చెక్ పోస్ట్ ఏర్పాటు.... ఎస్సై గజ్జల నరేష్



చింతకాని నవంబర్ 17ప్రజాజ్యోతి : జిల్లా కమిషనర్ సిపి సునీల్ దత్ గారు ఆదేశాల మేరకు చింతకాని మండలం చిన్నమండవ ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో చిన్నమండవ గ్రామంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎస్సై గజ్జల నరేష్ తెలిపారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కమిషనర్ ఆదేశం మేరకు ఆంధ్ర సరిహద్దు ప్రాంతం నుంచి అక్రమ ఇసుక లేదా రేషన్ బియ్యం గంజాయి రవాణా జరిగినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు బైండోవర్ కేసు లు నమోదు చేస్తామని ఎస్సై అన్నారు.... ఈ సందర్భంగా సర్పంచ్ పర్చ రామచందర్రావు మాట్లాడుతూ ఆంధ్ర సరిహద్దు ప్రాంతం ఇసుక మరియు రేషన్ బియ్యం గంజాయి లాంటివి అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినందుకు కమిషనర్ సునీల్ దత్ గారికి చింతకాని ఎస్ఐ నరేష్ గారికి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్ తెలిపారు..

మున్నురుకాపు వనసమరాధనను విజయవంతం చేసిన కుల బంధావులకు ధన్యవాదాలు

ఖమ్మం అర్బన్: (ప్రజా జ్యోతి) నవంబర్:17 ఈనెల 15వ(ఆదివారం) తేదీన ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో మున్నురుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వనసమరాధనను విజయవంతం చేసిన కుల బంధావులకు ధన్యవాదాలు తెలియజేశారు.మంగళవారం ఖమ్మం నగరంలోని జడ్పి సెంటర్ లో ఉన్న మున్నురుకాపు హాస్టల్ భవనంలో అసంఘం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘా నేతలు మాట్లాడారు.వన సమారాధనను గ్రాండ్ సక్సస్ చేసిన సంఘం పెద్దలు,యువతకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఓకే కులం,ఓకే సంఘం అనే నినాదంతో సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు.అలాగే బీసీ కులన్నింటితో పాటు అణగారిన వర్గాలను ఐక్యత చేసి మాహక్కుల కోసం పోరాడతామని పేర్కొన్నారు.బీసీ కులాలను అందులో మున్నురుకాపు కులాన్ని ప్రధానంగా పాలక వర్గాలు ఉన్న జనాభా కంటే తక్కువగా చూపించి అణచి వేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వనసమరాధన కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 30 వేల మంది కి భోజన వసతి కల్పించిన సంఘం గౌరవ అధ్యక్షులు,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మున్నురుకాపు కులంలో వెనుక బడిన నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లల విద్య నిమిత్తం,అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి ఆర్థిక చేయుత కల్పించే దిశగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వారి ఎంపీ నిధుల నుంచి సంఘం ఫంక్షన్ హల్ కు మంజూరు చేసిన గ్రాంట్ తో ఫంక్షన్ హల్ అభివృద్ధి



చేసుకుంటామని అన్నారు. గ్రామీణ,నియోయోజకవర్గ, పట్టణ స్థాయిలో సంఘ సభ్యులకు సభ్యత్వ నమోదు కల్పిస్తూ ఐక్యతను చాటుకుంటామన్నారు. పార్టీలకు అతీతంగా వనసమరాధన కు హాజరై విజయవంతం చేసిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శీలంశెట్టి వీరభద్రం, పసుపులేటి దేవేంద్రం,గౌరవ సలహాదారులు జాబిశెట్టి శ్రీనివాస రావు, పొదిలా రవికుమార్,మెంతుల శ్రీశైలం,జిల్లా కోశాధికారి మదూరి పూర్ణచందర్ రావు,ఉపాధ్యక్షులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుతోట రాజశేఖర్, మాటేటి నాగేశ్వరరావు, ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ మేకల బిక్ష్మయ్య,పట్టణ అధ్యక్షులు పార ఉదయ్ కుమార్, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు కొలనుపాక రమాదేవి, కోశాధికారి జీవిఎల్ నరసింహారావు,సంఘం నాయకులు కోనేటి నారాయణ,వనం శ్రీనివాసరావు, పాశం నాగేశ్వరరావు, తిరుమల శెట్టి జయలక్ష్మి,కొలనుపాక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్‌పై కేసు నమోదు

బోనకల్ ఎస్సై మాచినేని రవి

బోనకల్, నవంబర్ 17 (ప్రజా జ్యోతి): బోనకల్ లో అర్ధరాత్రి బోనకల్ పోలీస్ వారు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు బోనకల్ మాచినేని రవి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు 5 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. పోలీసుల విచారణలో ట్రాక్టర్ డ్రైవర్ నరేష్, ఆంధ్రప్రదేశ్ నుండి నుండి ఇసుకను తీసుకొచ్చి బోనకల్ మండలంలో అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు వెల్లడైంది. సుమారు రూ.5,000 విలువైన ఇసుకతో పాటు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని, ఇట్టి ఇసుక అక్రమ రవాణా పై ముగ్గురిపై చట్టపరమైన చర్యల నిమిత్తం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాచినేని రవి తెలిపారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ముధోల్‌లో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..

హైదరాబాద్ : ముధోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ బలం చేకూరింది. వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, పార్టీ సీనియర్ నాయకురాలు రమాదేవి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. బీఆర్ఎస్ లో చేరిన వారిలో పదికొండు మంది సర్పంచులు నలుగురు ఉప సర్పంచులు వున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఆపదలో విద్యార్థికి అండగా మట్టా దంపతులు

వాట్సప్ సందేశంతో కదిలిన వైద్యసాయం

కల్లూరు నవంబర్ 17 : ప్రజా జ్యోతి ఆపదలో ఉన్న విద్యార్థికి ఒక్క వాట్సాప్ సందేశం తో అత్యవసర వైద్య సాయం అందేలా రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చొరవ చూపారు. కల్లూరు పట్టణంలోని



తెలంగాణ గ్రామర్ స్కూల్ లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి అపెండిక్స్ సమస్యతో తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్నాడు. విద్యార్థి తండ్రి, స్థానిక జర్నలిస్ట్ చెవుల నరేష్ తన కుమారుడి పరిస్థితిని వాట్సప్ ద్వారా డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ఖమ్మంలోని ప్రముఖ ఆసుపత్రిలో విద్యార్థికి అత్యవసర శాస్త్ర చికిత్స జరిగేలా అవసరమైన ఏర్పాట్లకు చొరవ తీసుకుని, సకాలంలో వైద్యం అందడంతో విద్యార్థికి చికిత్స అందింది. ఆపద సమయంలో తమ కుమారుడికి అండగా నిలిచిన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు విద్యార్థి తల్లిదండ్రులు చెవుల నరేష్ భూలక్ష్మి దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ క్షేత్ర పరిశోధనలో పాల్గొన్న విద్యార్థులు



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి ఆధ్వర్యంలో మంగళ వారం మధిర వ్యవసాయ పరిశోధన స్థానం వ్యవసాయ డిప్లమా రెండవ సంవత్సరం విద్యార్థులు వరి, పత్తి మరియు మిరప పంటల సాగు వివరాలు మరియు సాగుకు అయ్యే ఖర్చు వివరాలను గ్రామంలోని సహకార సంఘంలో రైతులు పొందే సేవలు మరియు సొసైటీ వారు అందించే వివిధ రుణాలు మరియు ఎరువుల వివరాలను స్థానిక అభ్యుదయ రైతు సేలం అక్కిరెడ్డి ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం సిబ్బంది అరుణ, సుకన్య మరియు హరీష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా క్షయ వ్యాధి నిర్ధారణ ఎక్స్‌రే క్యాంపు



మధిర ప్రజా జ్యోతి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఖమ్మంపాడు సెంటర్,చిలుకూరు గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ కోసం ఎక్స్‌రే క్యాంపును నిర్వహించారూ ఈ క్యాంపులో భాగంగా క్షయ వ్యాధి లక్షణాలైన రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి మందగించడం, శరీర బరువు తగ్గడం, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం వంటి లక్షణాలు ఉన్న అనుమానితులను గుర్తించి వారికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించి, సరైన సమయంలో చికిత్స అందించడం ద్వారా దేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని వైద్య సిబ్బంది తెలిపారు. ప్రజలందరూ ఈ ఉచిత వ్యాధి నిర్ధారణ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా మందులు అందించడంతో పాటు, చికిత్సా కాలంలో పోషకాహారం కోసం ప్రతినెలా రూ.1,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కమల్ల సుధీర్ కుమార్, ఉపసర్పంచ్ నిడమనూరి వంశీకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సీనియర్ చికిత్స పర్యవేక్షకులు ఎన్. సందీప్, సీనియర్ చికిత్స ల్యాబ్ పర్యవేక్షకులు కె. శివ, జిల్లా ఎక్స్రే కోఆర్డినేటర్ అలీషా,సూపర్వైజర్ లంక కొండయ్య, ఏఎన్ఎంలు భారతి, నాగమణి, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఆశ కార్యకర్త నాగూర్ బీ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్ట భద్రుల గళమవుతా .....
మీ స్వరం అయ్యి మండలిలో కొట్లాడుతా...





ఖమ్మం అర్బన్: (ప్రజా జ్యోతి) నవంబర్:17

పట్టభద్రుల గళమవుతానని, మీ స్వరమై మండలిలో కొట్లాడతానని తెలంగాణ రక్షణ సేన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వైరా రోడ్ లో ఉన్న నాగార్జున ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు షేక్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడారు. పాలక పక్షాలు సామాజిక న్యాయం పాటించకుండా అగ్రవర్ణాలకు పెద్దపీట వేయగా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి తెలంగాణ ఉద్యమంలో అనేక సమస్యలు ఎదుర్కొని పోరాటం చేసిన బహుజన బిడ్డగా మీ ముందుకు తాను వస్తున్నానని అన్నారు. గతంలో వాగ్దానాలు చేసిన వ్యక్తులు పాలక పక్షాలకు తొత్తులుగా మారిన సందర్భంలో విద్యార్థి ఉద్యమ నాయకునిగా అందరికీ అండగా నిలుస్తానని, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వాడిగా కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థి గా పిహెచ్డి సాధించి ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా పేదరికం నుంచి ప్రజా సమస్యలు తెలిసిన పౌరుడిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు. మీలో ఒకడిగా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల బిడ్డగా నన్ను ఆశీర్వదించి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. బీసీ బిడ్డగా ప్రాంత వాసిగా ఉద్యమ నేతగా తాను చేసిన సేవలను గుర్తు ఉంచుకొని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆశీర్వాదంతో తనకిచ్చిన ఈ టికెట్ అశోక్ నగర్ సాక్షిగా నిరుద్యోగులుగా అవస్థలు పడుతున్న యువత అందరికీ తాను అండగా ఉంటానని అన్నారు. గతంలో హామీలు ఇచ్చి గెలిచిన వ్యక్తులు అధికార పార్టీలకు తొత్తులుగా మారినట్లు తాను మారనని, ప్రమాణ పూర్తిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు క్షేత్రస్థాయిలో తెలిసిన వ్యక్తిగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. తనకు పట్టబద్రులు అవకాశం కల్పించి తన భుజాలపై చేతులు వేసి పనులు చేయించుకునే విధంగా నడుచుకుంటానని స్పష్టం చేశారు. ఈ రోజు వెలుగుమట్ల కార్యక్రమం మీకు తెలుసు, ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఆ రోజు విశారదన్ మహారాజ్ తో కలసి 3రోజులు కవితమ్మ నిరవధిక దీక్ష చేసి 400 కుటుంబాలకు ఇండ్ల పట్టాలు ఇప్పించారని అన్నారు. రాహుల్ గాంధీ రోహిత్ వేముల చట్టం తెస్తామని ప్రమాణం చేసి పోయినాడు ,ఆ తర్వాత తాము హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పోయి నిలదీస్తే రెండు రోజుల తరువాత మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసారన్నారు. ఈ రోజు ఖమ్మం అంటేనే సింగరేణి. అలాంటి సింగరేణినీ ఇక్కడి బొగ్గు గనులను కేంద్రం ప్రైవేట్ పరం చేస్తూ



బొగ్గు గనులను అమ్ముతుంది. ఇక్కడ బిడ్డల ఉద్యోగాలను గాలి కీ వదిలేసి అమ్ముకొంటుందన్నారు. ఖమ్మం లో డిగ్రీ చేసి కోల్ బెల్ట్ లో కేటీపీస్ లో కాంట్రాక్ట్ కూలీలుగా ఖమ్మం పట్టభద్రుల బిడ్డలని మిగిలిపోతున్నారు. పోడు భూముల కోసం తన గ్రాడ్యుయేట్ బిడ్డలు పోరాడుతున్నారు. అయినా భూమి కి పట్టలేదు, నిరుద్యోగ బిడ్డలకు ఉద్యోగం రావడం లేదు ఇది ప్రభుత్వం నిర్లక్ష్యం అని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ ఇస్మాయిల్ మాట్లాడుతూ

తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దళిత బీసీ వర్గాల బిడ్డగా మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన ఒక బీసీ బిడ్డను ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిపారని, పేద వర్గాల అభ్యున్నతి కోసం కవితమ్మ చేస్తున్న కృషికి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రులు అవకాశం కల్పించాలని కోరారు.

తెలంగాణ ఉద్యమం పేరుతో పార్టీ స్థాపించి రాజకీయ ప్రయోజనాల కోసం సొంత లాభాలు వాటాల కోసం భారతీయ రాష్ట్ర సమితిగా ఏర్పడి ప్రజల అభిప్రాయాలను ఉద్యమ ఆశయాలను నెరవేర్చకుండా భారత రాష్ట్ర సమితి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. విద్యార్థి ఉద్యమకారులను విస్మరించి కేవలం ఆర్థిక అవసరాలే ప్రధాన అంశాలుగా అభ్యర్థులను నిలబెట్టి ఉద్యమకారులకు మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో సర్వం కోల్పోయిన వారిని పక్కన పెట్టి అంగ బలం అర్థ బలం ఉన్న వారిని రాజకీయాల ప్రాధాన్యతనిస్తూ ఉద్యమకారులకు మొండి చేయి చూపిందని అన్నారు.

అలాగే అధికార కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి ఎన్నికల్లో విజయం సాధించినాక హామీలన్నీ తుంగలో తొక్కి అధికారమే పరమావధిగా రాజ్య మేలుతూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.

కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బిజెపి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలకు కుచ్చుటోపి పెట్టిందని అన్నారు. దేశంలో ఉన్నటువంటి ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే, పోస్ట్ ఆఫీస్, ఇంకా అనేక రంగాలు ప్రైవేట్ పరం చేస్తూ ప్రజలను హత పాతాళానికి తొక్కేస్తుందని అన్నారు. ప్రజలతో సంబంధాలు లేని వారిని ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి స్థానిక ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితులు తీసుకొస్తుందని ఎద్దేవా చేశారు.

బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీ లు పేపర్ లీక్ లు చేసిన దానిని నెమర వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో పార్లమెంట్ ఇంచార్జ్ అనితా చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేందర్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరన్న, ఖమ్మం టౌన్ అధ్యక్షులు కర్లపూడి రఫీ, టి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు వీరభద్రం, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, టి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, సాగర్, వినోద్, సైదులు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడి కష్టాన్ని తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





వేంసూరు నవంబర్ 17(ప్రజా జ్యోతి)

ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడి కష్టాన్ని తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి వేంసూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్ ఆవరణలో జరిగిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ఆశీర్వదించి దీవించిన ఈ ప్రజా ప్రభుత్వం నిరుపేదల కష్టాన్ని ప్రత్యక్షంగా ఎరిగిన ప్రభుత్వమని అన్నారు. పేదవాడికి ఏం కావాలో గుర్తించి, వారి గుమ్మానికే సంక్షేమ పథకాలను చేరుస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు గత పదేళ్ల పాలనలో కమీషన్ల కోసం లక్షల కోట్లను కాళేశ్వరంలో కుమ్మరించారే తప్ప, పేదవాడి సొంతింటి కలను నెరవేర్చలేదని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ?మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలు, హైదరాబాద్ పట్టణానికి లక్ష ఇళ్లను మంజూరు చేశామన్నారు. ?మొత్తం 8 లక్షల ఇళ్లకు గాను, ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున సుమారు రూ. 40,000 కోట్లతో పేద ఆడబిడ్డలకు ఉచితంగా ఇళ్లు కట్టిస్తున్నామన్నారు. ?ఎటువంటి కుల, మత, రాజకీయ పార్టీ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 3వ, 4వ విడతల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లను అందించి తీరుతామని స్పష్టం చేశారు. రైతును రాజును చేయడమే తమ ధ్యేయమని మంత్రి తెలిపారు. ?రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు, రైతు భరోసా కింద ఎకరానికి రూ. 12,000 రెండు విడతల్లో అందిస్తున్నామని తెలిపారు. ?గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని భయపెడితే, తమ ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతన్నలకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 అదనపు బోనస్ ఇచ్చిందని అన్నారు. ?ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, రైతుల పంటలు ఎండకూడదని యూనిట్ రూ. 15 చొప్పున విద్యుత్ కొనుగోలు చేసి మరీ మొదటి పంటను పండించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. ఆడబిడ్డలకు ఉచిత పథకాలు, వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణీ, ?పేదింటి ఆడబిడ్డలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేదలకు పెద్దోళ్ళు తినే సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. గత తొమ్మిదిన్నరేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వకపోతే, తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందన్నారు. ?కోటి మంది డ్వాక్రా మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో గడిచిన 33 నెలల్లో రూ. 73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను అందించామని అన్నారు. ?గత ప్రభుత్వం నాణ్యత లేని బతుకమ్మ చీరలు ఇస్తే, తమ ప్రభుత్వం మొదటి విడతలో పాలపిట్ట రంగు చీరలు ఇచ్చిందని, రేపు 19వ తేదీన రెండో విడతలో చిలకపచ్చ రంగు ఇందిరమ్మ చీరలను ఆడబిడ్డలకు కానుకగా అందిస్తున్నామని తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే 73 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 14 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

చేయూత పింఛనుల మంజూరులో భాగంగా వేంసూరు మండలంలో వితంతువులు, వివిధ వృత్తుల వారికి కలిపి కొత్తగా 686 మందికి చేయూత పింఛన్లను మంజూరు చేశామని, మిగిలిన అర్హులందరికీ త్వరలోనే పింఛన్లు అందిస్తామని అన్నారు. కొత్త వాటితో కలుపుకొని కేవలం వేంసూరు మండలంలోనే ప్రతినెలా రూ. 1 కోటి 48 లక్షల రూపాయలను ప్రభుత్వం పింఛన్ల రూపంలో పంపిణీ చేస్తోందని మంత్రి తెలిపారు.

రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేస్తుండటాన్ని చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక రోడ్లపై విషం కక్కుతున్నాయని మంత్రి మండిపడ్డారు. గత పదేళ్లలో పేదలకు ఇళ్లు, సన్నబియ్యం, ఉచిత కరెంటు ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా పేదల ఇంటికి చేర్చుతామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పింఛన్ల పంపిణీ నేడు లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. ?రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందని ఎంపీ తెలిపారు. ?సన్నబియ్యం పంపిణీకి సుమారు రూ. 13 వేల కోట్ల ఖర్చు అవుతోందని తెలిపారు. ?ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ. 7 వేల కోట్ల ఖర్చుతో పాటు, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ కింద 60 లక్షల ఇళ్లకు లబ్ధి చేకూరుస్తోందని తెలిపారు.

ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని తెలిపారు. ?రాష్ట్రానికి భారీగా అప్పులు ఉన్నప్పటికీ, తల తాకట్టుపెట్టి అయినా పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త సంక్షేమ పథకాలను కూడా ప్రజా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎంపీ అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, మండలంలో ఇంతకుముందు 6,400 పింఛన్లు ఉండగా, అదనంగా మరో 680 పింఛన్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా విచారించి, ఎటువంటి లిమిట్లు పెట్టకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈసారి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా ఎంతోమంది ఎదురుచూస్తున్న అర్హులందరికీ నేడు న్యాయం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గ్రీవెన్స్ రోజుల్లో ప్రతి 10 దరఖాస్తులలో 3 నుంచి 4 దరఖాస్తులు పింఛన్ల కోసమే వచ్చేవని, ప్రస్తుత ఈ చర్య ద్వారా లబ్ధిదారులకు పెద్ద ఎత్తున ఊరట లభించిందని తెలిపారు. వికలాంగుల పింఛన్ కింద రూ. 4,016, మిగతా అన్ని రకాల పింఛన్ల కింద రూ. 2,016 లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయబడుతుందని, ఈ మొత్తం వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఆత్మగౌరవంతో బ్రతకడానికి తోడ్పడుతుందని కలెక్టర్ అన్నారు.

కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, దాదాపు పదేళ్ల కిందట వచ్చిన పింఛన్లు గత కాలంలో నిలిచిపోయాయని, ప్రజలందరూ ఎంతో ఎదురుచూసిన ఈ పింఛన్లను నేడు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తున్నామని తెలిపారు. మొదటి విడతగా ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులకు ఈ పింఛన్లు ఇవ్వడం జరిగిందని, త్వరలోనే రెండో విడతలో వృద్ధాప్య పింఛన్లు కూడా రానున్నాయని స్పష్టం చేశారు. ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని, మిస్ అయిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని అన్నారు.

ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత పేదలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు, ఉచిత కరెంట్, 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డు ద్వారా ఆరు కేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రైతన్నలకు రుణమాఫీ, రైతు భరోసా, సీజన్‌కు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు బోనస్ అందిస్తూ అన్ని వర్గాలను ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇంచార్జ్ డీఆర్డీవో శిరీష, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లగుల్ల నరసింహారావు, వైస్ చైర్మన్ కృష్ణార్జున రావు, వేంసూరు మండల తహసీల్దార్ మాణిక్ రావు, ఎంపిడివో బి. రంజిత్ కుమార్, స్థానిక సర్పంచ్ ఫక్రోద్దీన్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

సత్తుపల్లి పట్టణంలో కొత్త చేయూత పింఛనుల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి







సత్తుపల్లి నవంబర్17(ప్రజా జ్యోతి) పేదల ప్రజల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో సత్తుపల్లి మునిసిపల్ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రి కొత్త చేయూత పింఛనుల మంజూరు పత్రాలను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, పేదవాడి కష్టం ఎరిగి, వారికి ఏది చేస్తే మేలు జరుగుతుందో అటువంటి సంక్షేమ కార్యక్రమాలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామన్నారు. పేదింటి ఆడబిడ్డకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తున్నామన్నారు. అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు అందజేయడంతో పాటు, పెద్దోళ్ళు తినే సన్నబియ్యాన్ని పేదింటి ఆడబిడ్డలు కూడా తినాలనే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.కోటి మంది డ్వాక్రా మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో గడిచిన 33 నెలల్లో రూ. 73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇళ్లు అందించే బృహత్తర కార్యక్రమం కింద మొదటి విడతలో 4.5 లక్షలు, రెండవ విడతలో 2.5 లక్షలు, హైదరాబాదులో లక్ష ఇళ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను రూ. 40 వేల కోట్ల వ్యయంతో పేద మహిళలకు ఇళ్లు కట్టించుకునేందుకు ఇస్తున్నామన్నారు. పేదవారికి విద్య, వైద్య రంగాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తోందనీ మంత్రి అన్నారు.?దీపావళి నాడు ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా, గడిచిన 10 సంవత్సరాలుగా ఆసరా పింఛన్లు అందక ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబాలు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల కొత్త పింఛన్లు అందించే కార్యక్రమం అమలుచేస్తున్నామన్నారు. ?సత్తుపల్లి మునిసిపాలిటీ హెడ్‌క్వార్టర్స్‌లో సుమారు 1,252 చేయూత పింఛన్లను ప్రతి నెలా రూ. 2 కోట్ల 18 లక్షల చొప్పున పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పింఛనుదారులు ఎవరైనా మృతి చెందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్‌గా పింఛను వర్తింపజేసే నూతన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

?గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు పంపిణీ చేయగా, వాటిని పంటపొలాల్లో రక్షణకు వాడారే తప్ప ఆడబిడ్డలు ఎవ్వరు కట్టుకోలేదని, ఈ ప్రభుత్వం పేద ఆడబిడ్డలకు పాలపిట్ట రంగు చీరలు అందించిందని, రాబోయే రోజుల్లో నవంబర్ 19న ఆడబిడ్డలకు చిలకపచ్చ చీరలను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్-1 నుండి గ్రూప్-4 వరకు సుమారు 72 వేల ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేయడం జరిగిందని అన్నారు. ఇది పేదల ప్రభుత్వం అని, పేదల పక్షాన నిలబడి వారి అవసరాలను గుర్తించి సంక్షేమాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వం చేసిన రూ. 8 లక్షల కోట్ల అప్పులు మిగిలించగా, ప్రజలందరిపై లక్షల రూపాయల భారం ఉండిందన్నారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనకడుగు వేయకుండా పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే అనేక కొత్త సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ?మహిళలందరికీ మేలు చేకూరుస్తూ ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఒక్కో ఏడాదికి రూ. 7 వేల కోట్ల ఖర్చు ప్రభుత్వ భరిస్తోందని తెలిపారు. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతోందన్నారు. రేషన్ ద్వారా సన్నబియ్యం అందించేందుకు సుమారు రూ. 13 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు.

?రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, అలాగే 70 వేల కొత్త ఉద్యోగాలను కల్పించామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్లు మంజూరు చేయబడుతున్నాయని, ఇందుకోసం ఇప్పటికే రూ. 40 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, గతంలో పెన్షన్లు ఇవ్వలేదని ప్రశ్నించిన వారికే నేడు నిరాటంకంగా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. ?కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పేదల ప్రభుత్వమని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తుందని ఎంపీ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం తదుపరి విడతలు కూడా క్రమంగా కొనసాగుతాయని, ప్రజల ప్రతి సమస్యకు ప్రభుత్వం స్పందించి అండగా నిలుస్తుందని అన్నారు.కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ,

?సత్తుపల్లి మునిసిపాలిటి పరిధిలో ప్రస్తుతం కొత్తగా మరో 1,252 పింఛన్లను అదనంగా మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా విచారించి, ఎటువంటి పరిమితులు విధించకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఈసారి పింఛన్లు మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఎంతోకాలంగా దరఖాస్తు చేసుకుని, సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న ఎంతోమందికి నేడు న్యాయం జరిగిందని, లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోందని తెలిపారు. దివ్యాంగులకు నెలకు రూ. 4,016 చొప్పున, ఇతర అన్ని రకాల పింఛన్ లబ్ధిదారులకు నెలకు రూ . 2,016 చొప్పున అందిస్తున్నామని తెలిపారు.?ఈ ఆర్థిక సహాయం ద్వారా లబ్ధిదారులు ఎవరిపైనా ఆధారపడకుండా ఆత్మగౌరవంతో, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, గత పదేళ్లుగా నూతన పింఛన్ల కోసం ఎంతో మంది పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ఎదురుచూశారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నేడు కొత్త పింఛన్లను పంపిణీ చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంపై ప్రత్యేక అభిమానంతో నిధులు మంజూరు చేస్తూ, అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

?ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు మరియు వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆసరాగా నిలిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత అన్నలా ఆలోచించి పింఛన్లు మంజూరు చేశారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీలను కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని, మొదటి విడతలో 3,500 ఇళ్లు ఇచ్చామని, రెండో విడతలో మరో 2,500 ఇళ్లు ఇవ్వబోతున్నామని తెలిపారు.

?కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, తద్వారా పేదలకు సన్నబియ్యం అందించి కడుపునిండా అన్నం పెడుతున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ద్వారా పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలిగిందని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసాతో పాటు సన్నధాన్యానికి బోనస్ ఇస్తూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని అన్నారు.

?ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ప్రతి ఇంటికీ కనీసం రెండు నుంచి మూడు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే అన్నారు. గత వరదల సమయంలో నష్టపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బాధితుల సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

?పదవులు ఉన్నా లేకపోయినా గత 25-30 ఏళ్లుగా ప్రజల మధ్యనే ఉంటూ సేవ చేస్తున్నామని, భవిష్యత్తులోనూ మీ ఆశీర్వాదంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

?ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇంచార్జి డీఆర్డీవో శిరీష, మున్సిపల్ చైర్‌పర్సన్ రెహానా బేగం, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ చల్లగుల్ల నరసింహారావు, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్ నర్సింహా, మండల తహసీల్దార్ రవికుమార్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.